# జాతీయం

కోనయ్య పేకాట అంటే చెవికోసుకుంటాడు. అందులోనూ బేస్తులో నిధి. అది ఆంధ్రుల జాతీయపుటాట అంటాడు. బేస్తురాని తెలుగువాడు తన దేశానికి ఎంతో అపచారం, ద్రోహం చేస్తున్నాడని కోనయ్య వుద్దేశం.

కోనయ్యకి 'బేస్తుగా'డని పదిమందీ కలసి పేరుపెట్టారు. అది తనకొక బిరుదన్నాడు. అసలు అన్నప్రాశననాడే వాడి తండ్రి, తనకి కూడా పేకాట అంటే మక్కువ వుండడంవల్ల, పువ్వులు పుస్తకాలతో పాటు పేకముక్కలు కూడా అక్కడ పెడితే, బేస్తుగాడు ఇస్పేటుఆసుని పట్టుకున్నాడట అన్నీ వదిలి. తండ్రి పరమానంద భరితుడయాడుట. బడిలో ప్రవేశపెట్టాక, కొనుక్కు తినడానికిచ్చిన కానీని, దారిలో పేకాట లాటరీలో పెట్టి రూపాయికి పైగా సంపాదించి, ఇంక వాడు డబ్బులు ఇవ్వకపోతే తన్ని, కరచి, ఏడ్చి వచ్చేశాడుట. అలా ఒకటి రెండుసార్లు అయాక, వీడికి ఎలాగా చదువు కుదరదు, జీతమేనా కలిసివస్తుందని తండ్రి బేస్తుగాడిని బడి మానిపించి, తనతో పేకాటకి తీసుకుపోయి ప్రక్కన కూర్చోపెట్టుకుంటూండేవాడుట. పోయేవరకూ కూడా బేస్తుగాడు ఈ విషయం ఎంతో వుద్రేకంతో చెబుతూండేవాడు. తను పేకముక్కలచేత మాటాడించగలిగాడంటే అదంతా తన తండ్రి చిన్నప్పుడు తనకిచ్చిన తరిఫీదే కారణం అంటూండేవాడు.

బేస్తుగాడి తండ్రి ఇంత తినడానికిచ్చి చచ్చాడు. దానితో వీడు కాలక్షేపం చేస్తూ, పేకాటసాధనలో కాలం వెళ్ళబుచ్చేవాడు. కొంతకాలానికి బేస్తులో అందెవేసిన చేయి అనిపించుకున్నాడు. తరువాత ఇది పద్ధతి కాదని తన వూళ్ళోనే చిన్న బేస్తుక్లబ్బు పెట్టించాడు. రోజూ సాయంత్రం నాలుగైదు జట్లు అక్కడ పేకాడుతూండేవారు. ఇదే విధంగా వూరూరూ తిరిగి, ప్రతి వూళ్ళోనూ బేస్తుక్లబ్బులు పెట్టించాడు. తరువాత బేస్తుపోటీలు ఏటేటా జరిపించుతూండేవాడు. తన తండ్రిపేర బేస్తు షీల్డుఒకటి కొనిచ్చాడు పేకాట పోటీలకి. తరువాత బేస్తులో తరిఫీదు ఇవ్వడానికి చిన్న స్కూలుపెట్టాడు. పోష్టుద్వారా కూడా తరిఫీదు ఇచ్చే ఏర్పాట్లుచేశాడు.

బేస్తుగాడు ఏవూరు వెళ్ళినా వందమందికి పైగా స్టేషనుకి వెళ్లి ఆహ్వానించేవారు. వాడు కానీ మొదలుకొని పది రూపాయిలమేజు వరకూ కూడా ఆడాడు. ఒకసారి, కాసుమేజుపెట్టి ఆడుతూంటే, కిట్టనివాళ్లు జూదం ఆడుతూన్నారని పోలీసులకి తెలియజేస్తే పోలీసులువచ్చి పట్టుకుని, కేసుపెట్టి ఏడాది జెయిలులో వేశారు. జైలులోంచివచ్చిన తరువాత బేస్తు ఆట జూదంలోకి రాదనీ దానిమీద ప్రభుత్వం నిషేధంతీసేయాలనీ, అది ఆంధ్రులజాతీయ హక్కు అనీ, బేస్తుని నిషేధించడం ఆంధ్రజాతీయతకి తీరని అవమానమనీ, ఆంధ్రరాష్ట్రంవచ్చివుంటే ఇటువంటి అవమానం జరిగివుండక పోననీ పెద్ద అలజడి లేవదీశాడు. ప్రతీవూళ్లోనూ పెద్ద పెద్ద సభలు జరిపి ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించాడు. చివరకి మద్రాసువెళ్ళి అసెంబ్లీకి ఎదురుగుండా పికెటింగ్

— [illegible]

జరిపాడు. నాలుగురోజులతరువాతి ప్రభుత్వంవారు, బేస్తుగాడిని బలవంతంగా తీసుకుపోయి జెయిలులో పడేసి ఆరునెలలతరువాత వదిలేశారు. అప్పుడు వాడి వూరు వెడుతూంటే, ప్రతీస్టేషనులోనూ జనం తండోపతండాలుగా వచ్చి వాడిని పూలదండలలో ముంచెత్తేశారు. వాడి వూరు వూరంతా స్టేషను దగ్గర వుంది. రైలు దిగగానే 'బేస్తుగాడికీ జై' అని మిన్నుముట్టేటట్లు జయధ్వానాలు చేశారు. బ్యాండుమేళంతో వూరేగించి క్లబ్బుకి తీసుకువెళ్లారు. అక్కడ బేస్తుగాడు పెద్ద వుపన్యాసం ఇచ్చాడు.

బేస్తుగాడు, వూరికో పద్ధతిని బేస్తు ఆడడం చూసి దానివల్ల పైవూరినుంచి వచ్చినవాళ్ళు చిక్కుపడతారని, ఈ పద్ధతులన్నీ సేకరించి, పరిశీలించి, పరిశోధన చేసి, ఒక జాతీయపద్ధతిని దేశమంతటా అవలంబించడానికి నియమావళి ఏర్పాటు చేశాడు. అందులో రెండు బేస్తులమీద ఆటకాయలు, కోట్లు పుచ్చుకోకూడదనీ బేస్తుమీద బేస్తుకి పడేయచ్చుననీ, రెండుకి నరికి కుదేలు చేయకూడదనీ, రెండు బేస్తుల మీద కుదేలుపంపకాలు బేస్తులు తేలే వరకూ నిలపవచ్చుననీ వ్రాశాడు. కొత్తగా నేర్చుకునేవారికి కొన్ని సూత్రాలు వివరాలు వ్రాశాడు. రెండుకి నరకడం అంటే ఏమిటో, మేజులు, దోసెలు, కుదేళ్ళు అంటే ఏమిటో ఒకటి రెండు మూడులంటే ఏమిటో, జాకరుతో ఎలా ఆడాలో రాజు జాకీ వరసల్లో ఆట వేయవచ్చునో వేయకూడదో, డింజా అంటే ఏమిటో,

"ఏమండీ సరోజమ్మగారూ! మొత్తానికి వజ్రాలహారం చేయించుకొన్నారే. ఈ ఏడాదిలో మీకు డబ్బువసులుబాటు చాలదనీ, నగ ఏదీ చేయించుకోలేకపోవచ్చుననీ మొదట్లో దిగులుపడ్డారు కదూ!"

"మరేనండి, రుక్మిణమ్మగారు! మొదట్లో అలాగే అనుకొన్నాం కానీయండీ, మొన్న జరిగిన ఆ రైల్వే ప్రమాదంలో మా ఆయన చేయి విరిగిపోయింది; అందుకు నష్టపరిహారంగా రైల్వేవారు రెండువేల రూపాయలుయిచ్చారు. ఏదో- సమయానికి ఆ డబ్బు అందబట్టి సరిపోయింది కానీ,- లేకపోతే యీ ఏడాది పొడుగునా ఏ నగా చేయించుకోలేకపోయేదాన్నే సుమండీ!"

డింజా అన్నప్పుడు ఏరంగు ఆడాలో అన్నీ విపులంగా వ్రాశాడు. పైగా కానీ మొదలుకుని పది రూపాయిలవరకు మేజాలో ఆటకి, బేస్తుమీద భేస్తు రెండు బేస్తులమీద కుబేలు వగైరాలకి మనిషికి ఎంత వస్తుందో ఒక పట్టీకూడా తయారు చేశాడు.


వాడు భేస్తు ఆడుతూంటే జనం విరగ బడి చూసేవారు. వాడిది దిగుడు చేయి అవుతే ఆటవేయడానికి భయపడేవారు. ఎందుకంటే కోటనే ఆట కు నేలయేటట్లు దిగేవాడు. ఎప్పుడూ కింద బేస్తు ఒకటి వుంచుతూండేవాడు. ఎందుకంటే ఎప్పుడూ పీకం ఒకటి వుండాలి, వుంటే దానిమీద జారుతూంటా రనేవాడు. వాడు క్రింద


# ఈ ఉపఖండములో మలేరియా వలన ప్రతి సంవత్సరము 20 లక్షల మందికి పయిగా మృతి నొందుచున్నారు.

మలేరియా వల్ల కలిగే ప్రజా మారణసంఖ్య అటుండ యీ జాడ్యముచే నీరసించిన రోగులు యితర వ్యాధులకతి శీఘ్రముగా పాతులగుట గమనించిన పయి భయంకర సంఖ్య మరియు పెరుగు దల సూచించును. మలేరియా సోకుడు నిన్నెల్లప్పుడు బెదరించుచుండును. రోయెందుకన నిన్నా రోగమంటుటకొక దోమ కాటు చాలును. యీ బెదరింపును నీవు నిర్లక్ష్యము చేసుకోజాలవు.

యీ దినమే నిన్ను మలేరియా బారినుండి 'పాలుడ్రిన్' కాపాడగలదు. ఒక అణా విలువయిన ఒక మాత్ర వారమునకొక తూరి సేవించుచున్న, రోగమును నీదరికి రానీయదు. నీవునీ కుటుంబమును మలేరియానుండి కాపాడు కోగల శాధ్యతకు కాగల ఖర్చు ఒకరికి ఒక వారమునకు ఒక అణా మాత్రమే. మోతాదులు తెలుసు కొనుటకు క్రింది వివరముల చూడుడు.

మలేరియా రోగకారణమైన దోమ ఒక కాటుతో మలేరియా క్రిములను నీ రక్తములో ప్రవేశపెట్టును. యెప్పుడును యేటవాలుగా మూగు ఆ దోమను నీవు సులభముగా గుర్తింప గలవు. వీటి అభివృద్ధి కాధారమైన నీటి నిలువలు ఇండ్ల పరిసరాలలో వుంచ కుండిన మలేరియా బారి నుండి తప్పుకోగలరు. నిదురించు నపుడు దోమతెరను వాడుడు. దోమలను చంపుటకు 'గమెక్సేన్' క్రిమి కీటక సంహారిణిని మీ గృహములయందు చల్లియుంచుడు.



### యీ అపాయకర చిహ్నములు గమనింపుడు:

మొదట చలిచే వణికించును, జ్వరము తగిలి చెమటలు పోయును. దేహమంతట నొప్పులు, తీపులు పుట్టును. యీ సూచనలను అశ్రద్ధ చేయక తక్షణమే వైద్య సలహా తీసుకొనుము. అప్పుడు మీకు మలేరియా సోకయున్న 'పాలుడ్రిన్' సేవించిన కొద్ది రోజులలో నయమగు నదియు, యికముందు రాకుండుటకు, అది ఎట్లు తోడ్పడ గలదో కూడ వైద్యుడు మీకు తెలియ పరచును. స్వచ్ఛమైన 'పాలుడ్రిన్' వుల్లిపొర కాగితములలో ఆరోగ్య విధానముగా సీలుచేయబడినవే దొరుకును. మాత్ర ఒకటి ఒకణా మాత్రమే.

# 'పాలుడ్రిన్'

## మలేరియాను తరిమివేయును



సేవించు విధానము

రక్షణకొరకు: వరివయసుగలవారు, 12 యేండ్లకు మించినవారు ఒక మాత్ర వారమునకు. 6 నుండి 12 సంవత్సరములలోగల పిల్లలకు అర్ధ మాత్ర. 6 సంవత్సరముల వయస్సు మించని పిల్లలకు పావుమాత్ర చొప్పున ప్రతి దినము జ్వరము తగ్గువరకు యివ్వవలెను.

రక్షణార్థం: మోతాదు పై కనుపరిచినట్లే కాని వారమున కొకమారు నిర్ణీతమైన దినముననే సేవించుచుండవలెను.

'పాలుడ్రిన్' ను భోజనానంతరం సేవించి జలముతోనను. పాలతోనను గాలకముగా త్రాగవలెననునది జ్ఞాపకముంచుకొనవలెను.




ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

ICP 28

## ★ బేస్తు ★

ఆసు వుందని చెబితే వుండి తీరవలసిందే. పైగా బేస్తు చరిత్రలో ఎన్నడూ జరగని ఆటలు నెగ్గాడు. ఒకసారి రెండు పెద్దబేస్తుల మీద, స్వంతం ఆటతో, దోసెలు, కోట్లు, నాలుగాసుల మేజులు, బేస్తులు అన్నీ పుచ్చేసుకున్నాడు. అలాంటివి ఎన్నో చేశాడు.

నిత్యజీవితంలో కూడా బేస్తుపదాలనే వాడేవాడు. శకునం మంచిది రాకపోతే 'మన పని కుదేలవుతుందేమో' అనేవాడు. అన్నం ముద్దవుతే 'ఇలా బేస్తు చేసేశావేమిటి' అనే వాడు. ఎవరేనా సలహా అడిగితే 'రెండుకి నరకపోయి' అనడం పరిపాటి. ఎవరేనా తలపెట్టిన పనులన్నీ జరిగిపోయాయని చెబితే 'కోటయిపోయిందన్నమాట' అని వుత్సాహాన్ని చూపించేవాడు. ఏ వస్తువేనా ఎక్కువ ధర చెబితే 'దిగుడు చేయి అని స్వంతం చెప్పకు మరీ' అని హెచ్చరించేవాడు. చేబదులు కని ఎవరేనావస్తే 'మనపనీ డింజాగానే వుందోయ్' అని చప్పరించేసేవాడు.

ఎక్కడికి వెళ్లినా బేస్తుగాడిని బేస్తుల భీముడనీ, బేస్తుల సింహమనీ ఏవేవో బిరుదులిచ్చేవారు. చివరికి చచ్చిపోయేముందు విల్లులో తన యావదాస్తినీ బేస్తోద్ధరణ సంఘం ఒకటి ఏర్పాటుచేసి దానికిచ్చేశాడు. అంతిమకోరికకింద తన శరీరాన్ని పేకముక్కలతో దహనంచేయాలన్నాడు. అదేవిధంగా అన్నిరకాలపేకలతో చితిని ఏర్పరచి వాడిని దహనంచేశారు. కొన్ని వేలమంది శ్మశానవాటికకి వెళ్ళి ఒక్కొక్కకొత్తపేకని వాడి చితిమీద పడేశారు. పేకలు తయారుచేసే కంపెనీలు, పేకాట క్లబ్బులు కొత్తాపాత పేకల్ని కొన్నికట్టల్ని పంపించాయి. ఆవిధంగా పుట్టిందిమొదలు చచ్చేవరకూ బేస్తుగాడు తన జీవితాన్ని బేస్తు ఆటకే ధారపోసి ధన్యజీవి అనిపించుకున్నాడు.

★

ఫోటో మార్కు పరిమళ వక్కపొడి
మంచి వాసనలతో తయారుచేసినది.
చాలా శ్రేష్ఠమైనది.



15 తులములు గల ప్యాకెట్లులోను ఒక మణుగు గల టిన్నులు లూజాగను చాలా అనుకూలమైన ధరలతో F. Q. R. మదరాసు డెలివరికి సప్లయి చేయగలము. పర్లాకిమిడి, రాజమండ్రి, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి యింకా అనేకమైన చోట్లలో చాలా ప్రసిద్ధి జెందినది. ఇంకా వక్కలు అనేకమైన రకములు చాలా సరసమైనధరలకు పంపగలము.

A. సుబ్రాయులు శెట్టి & సన్స్,
132, ఆదియప్ప నాయక్ వీధి, జి. టి మద్రాసు.
టెలిగ్రామ్: "SUPERIOR" టెలిఫోన్: 4764.




1 తులము టిన్నులలో అన్నిచోట్లదొరుకును.
శ్రీ అంబాళ్ అండు కంపెనీ,
తపాలు పెట్టె నెం. 8. మదరాసు.

నారసింహలేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి - నెల్లూరు జిల్లా.